నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ఆదివారం, ఫిబ్రవరి 09 2025 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# హరిత హంతకులకు బంపర్ ఆఫర్



- అక్రమంగా చెట్లు నరికేసుకోండి.. అమ్మేసుకోండి.
- దొరికితేనే దొంగ.. దొరకనంతకాలం మీరే" కలప కింగ్"
- శాఖపరమైన చర్యలు ఉండవు..
- పోలీస్ కేసులు అసలే ఉండవు..

ముప్పాళ్ల, మేజర్ న్యూస్ : రండి బాబు.. రండి. ప్రభుత్వ స్థలాల్లో, ఎవరు పట్టించుకోని ప్రాంతాల్లో ఉన్న భారీ వృక్షాలను అక్రమంగా నరికేసుకోండి., అమ్మేసుకోండి... అంటూ "హరిత హంతకులకు " బంపర్ ఆఫర్ ఇస్తున్నారు.. మండల పరిధిలోని రెండు శాఖలకు చెందిన అధికారులు. ఓ.. ఇంతకు హరిత హంతకులు ఎవరు అంటారా..!! అదేనండి.. పచ్చని చెట్లపై, గొడ్డలి వేటు వేసి, వాటి ప్రాణం తీసి,

మిగతా 2లో





# అందరికీ సహకరించి ఆలపాటిని గెలిపిద్దాం

- గురజాల ఎమ్మెల్యే యరపతినేని పిలుపు
- పిడుగురాళ్ల లోప్రైవేట్ పాఠశాలల డైరెక్టర్లతో ఆత్మీయ సమావేశం

పిడుగురాళ్ల,మేజర్ న్యూస్ – పట్టణంలోని శుభమస్తు కళ్యాణమండపం నందు ప్రైవేట్ పాఠశాలల డైరెక్టర్ల ఆత్మీయ సమావేశంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ.. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఉద్యోగస్తులు, టీచర్లు, నిరుద్యోగ యువత, ముందుకు వచ్చి మద్దతు ఇచ్చి గెలిపించారన్నారు. అలాగే రేపు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో మీ అందరి సహకారంతో గెలిపించాలని కోరారు. అలపాటి రాజేంద్రప్రసాద్ సౌమ్యుడని,విద్యావంతుడు, విద్యాసంస్థల నడుపుతూ విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ మంచి ఉన్నత విద్యను అందించడంలో సఫలీకృతులయ్యారని, అందుకే ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని బలపరచాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో విద్యాసంస్థలతో పాటు, పార్టీలతో సంబంధం లేకుండా సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడ్డారని, వారు చేసిన అరాచకాలకు విసుగుచెంది వైసీపీని ప్రతిపక్ష హెూదా లేకుండా చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యాసంస్థలను నాశనం చేశారని, కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే పోలవరం, రాజధాని, విద్యాసంస్థలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తారన్నారు. ఒకప్పుడు పల్నాడు అంటే ఫ్యాక్షనిజమని, కక్షలు కాపాడినయాలతో నియోజకవర్గం ఉండేదని, దాని

మిగతా 2లో

# కట్టుకథలల్లి తప్పుడు కేసులా..?



- నాతోపాటు,నా కటుంబసభ్యులపై తప్పుడు కేసులు పెడతారా.?
- అక్రమ కేసులు, అక్రమ సంపాదనపైనే ప్రత్తిపాటి దృష్టి
- అక్రమ కేసులకు బెదిరేది లేదు
- మాజీ మంత్రి విడదల రజిని ఆగ్రహం

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్**

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది. ఇష్టం వచ్చినట్లుగా రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ కేసులు పెడుతున్నారు.అక్రమ కేసులు పెట్టడం అనేది ఒక ప్రభుత్వ విధానంలాగా కొనసాగుతోందని మాజీ మంత్రి విడుదల రజిని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం చిలకలూరిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటల్లోనే విందాం. చిలకలూరిపేట నియోజకవర్గంలో ఆటవిక, అరాచక పాలన కొనసాగుతోంది. స్థానిక ఎమ్మెల్యే అవినీతిలో ఘనాపాటి అయిన ప్రత్తిపాటివ పుల్లారావు తప్పుడు ఫిర్యాదులు ఇప్పించి అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారు. ఐదున్నరేళ్ల కిందట అట.. టీడీపీ సామాజిక కార్యకర్త సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు

మిగతా 2లో

## వార్డు సచివాలయాల వారీగా అనధికార కట్టడాలకు అడ్డుకట్ట వేయాలి

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా అనధికార కట్టడాలు నిర్మాణం జరగకుండా ప్లానింగ్ కార్యదర్శులు పటిష్టంగా పర్యవేక్షణ చేయాలని, నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం కమిషనర్ తమ రోజు వారీ పర్యటనలో భాగంగా వికాస్ నగర్, ఎస్విఎన్ కాలనీ, కొరెటే పాడు తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను

మిగతా 2లో

# సమస్యలు వింటూ.. భరోసానిస్తూ..

- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్
- అందరి సమస్యలనూ ఆలకించిన ఎమ్మెల్యే నసీర్
- నేనున్నాంటూ ప్రతి ఒక్కరికీ భరోసా
- వందకుపైగా అర్జీలు సమర్పించిన ప్రజలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా మారింది. ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా

మిగతా 2లో

# శ్రీలక్ష్మి ఫుట్ బాల్ ఆట ప్రతిభని మెచ్చి లేఖరాసిన ప్రధాని మోడీ

## జిల్లా కలెక్టర్, డి ఈ ఓ అభినందనలు

**గుంటూరు మేజర్ న్యూస్ :**

హృదయపూర్వక అభినందనలు! మీ కృషి మరియు అంకితభావానికి దేశ ప్రధానమంత్రి నుండి ప్రశంస లభించడం నిజంగా గర్వించదగిన విషయం. మీ ఆట ద్వారా మీరు మీకే కాదు, మొత్తం దేశానికి గౌరవాన్ని తెచ్చారు. ఈ లేఖ మీ కఠిన శ్రమకు అంకితభావానికి నిదర్శనం. మీరు ఇలాగే ముందుకు సాగుతూ మరిన్ని విజయాలను సాధించాలని ఆశిస్తున్నాను. మీ విజయం అందరికీ ప్రేరణగా నిలుస్తుంది..!

మరొకసారి హృదయపూర్వక శుభాకాంక్షలు..! నరేంద్ర మోడీ నుండి పాఠశాల విద్యార్ధిని కి వచ్చిన లేఖను పరిశీలించి లేఖ పొందిన విద్యార్ధిని కి గుంటూరు డి ఈ ఓ అభినందనలు తెలిపారు. ఫుట్బాల్ గేమ్స్ లో సాంఘిక నాటక రచయిత టీ తాతారావు యాదవ్ కుమార్తె తాడిబోయిన శ్రీలక్ష్మి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీ లక్ష్మిని అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని ఉప్పలపాడు జడ్పీ హైస్కూల్ కి పంపించినారు గుంటూరు జిల్లా పెదకాకాని మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన తాడి బోయిన తాతారావు యాదవ్ కుమార్తె తాడిపోయిన శ్రీ లక్ష్మీ యాదవ్ గత సంవత్సరం జరిగిన బీహార్ నేషనల్ ఫుట్బాల్ గేమ్స్ లో పాల్గొనడం జరిగింది అలానే అనంతపూర్ లో జరిగిన ఫుట్బాల్ నేషనల్ గేమ్స్ లో కూడా



శ్రీలక్ష్మి అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, నగర కమిషనర్ శ్రీనివాసులు..


లేఖ పొందిన విద్యార్ధిని కి అభినందనలు తెలిపిన డి ఈ ఓ రేణుక

పాల్గొనడం జరిగింది పీఎం మోడీ ప్రవేశపెట్టిన వికసిద్భారత్ ప్రోగ్రాంలో భాగంగా ప్రేరణ కార్యక్రమంలో గుజరాత్ లోని ఓడోదరలో వారం రోజులు మోడీ చదివిన స్కూల్లో శిక్షణ తీసుకోవడం జరిగింది ఆగస్టు 15 జరిగిన స్వతంత్ర దినోత్సవ కార్యక్రమంలో స్పెషల్ ఇన్వైట్ గా ఆహ్వానం మేరకు ఢిల్లీ వెళ్లి రావడం జరిగింది క్రాఫ్ట్ సమస్త వారి సహకారంతో ఢిల్లీలో జరిగిన బాలల హక్కులు బాల కార్మికులు బాల్యవివాహాలు సెమినార్లో పాల్గొనడం జరిగింది మన స్టేట్ నుంచి సెలెక్ట్ అయి వెళ్లి రావటం జరిగింది గుంటూరు జిల్లాలో జరిగిన వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జరిగిన డిబేట్లో ఫస్ట్ రావడం జరిగింది ఓటర్స్ డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొని గుంటూరు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది స్కూల్ తరఫున జరిగిన జిల్లా స్థాయి కాంపిటీషన్లో డీఈఓ సీవీ రేణుక చేతుల మీదుగా మేమెంటాం అందుకోవడం జరిగింది ఇలా ఆటల్లోనూ చదువులోనూ రాణిస్తూ ఉప్పలపాడు జడ్పీ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న తాడి బోయిన శ్రీ లక్ష్మీ యాదవ్ భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో సివిల్స్ కు ప్రిపేర్ అయి ఐఏఎస్ అవ్వాలని తన లక్ష్యంగా ముందుకు వెళ్తున్న శ్రీలక్ష్మికి గుంటూరు జిల్లా యాదవ సంఘం వారు సహాయ సహకారాలు అందించడం జరిగింది ఇలా చదువుకుంటూ ముందు వెళ్ళటానికి తన ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులని భవిష్యత్తులో మంచి స్పాన్సర్స్ ద్వారా ఇంకా గేమ్స్ లో మెలుకువలు నేర్చుకొని ఐఏఎస్ అవ్వాలని తన కోరిక తెలియజేసింది

# మహీంద్రా ఎలక్ట్రానిక్ ఎస్, యు, వి కార్ ప్రారంభం



**గుంటూరు, మేజర్ న్యూస్**

గుంటూరు జెకెసి కళాశాలలో పయనీర్ సంస్థల అధినేత చుక్కపల్లి రమేష్ ఆధ్వర్యంలో మహీంద్ర ఎలక్ట్రానిక్ ఎస్ యు వి కార్ ప్రారంభోత్సవం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధి వల్లే

# ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపొందింది

## -చుండూరు ఉమామహేశ్వర రావు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్** బిజెపి చేస్తున్న అభివృద్ధి వల్లే ఢిల్లీ ప్రజలు ఎన్నికల్లో అద్భుత విజయాన్ని అందజేసినందుకు ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాల ను జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు శనివారం తెలిపారు. . రెండు దశాబ్దాల తదుపరి బిజెపికి ఢిల్లీ ప్రజలు అవకాశం ఇచ్చారని చుండూరు అన్నారు. గత దశాబ్దం కాలం నుండి బిజెపి అనుసరిస్తున్న విధానాలు చేస్తున్న అభివృద్ధి తో పాటు ఎన్డీఏ కూ టములోని పార్టీలు ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నందువలన ఢిల్లీ ప్రజలు అద్భుతమైన విజయాన్ని అందజేశారని ఉమామహేశ్వర రావు అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ,పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అద్భుత విజయాలను సాధించే దిశగా ముందుకు వెళుతుందని దీనికి కేంద్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా ఉంటుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు అన్నారు.

# భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ప్రత్యేక పూజలు

**వినుకొండ మేజర్ న్యూస్**



భీష్మ ఏకాదశి సందర్భంగా వినుకొండ శ్రీనివాస నగర్‌లోని అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు, ప్రముఖుల రాకతో ఆలయం మొత్తం సందడిగా మారింది. ఈ సందర్భంగానే లక్ష తులసి పూజలు, విష్ణు సహస్రనామ పారాయణం కన్నులపండువగా నిర్వహించారు. వేంకటేశ్వరస్వామికి తులసి దళాలతో జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రత్యేక పూజలు చేశారు. వారికి అర్చకులు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణను ప్రారంభి భక్తులకు పంపిణీ చేశారు. తర్వాత మాట్లాడిన చీఫ్ విప్ జీవీ భీష్మ ఏకాదశి పర్వదినాన స్వామివారిని దర్శించుకుంటే సర్వ శుభాలు జరుగుతాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని చెప్పారు. లక్ష తులసీదళ పూజ చాలా చక్కగా నిర్వహించారన్నారు. ఆ వెంకటేశ్వరస్వామి కృపతో రాష్ట్ర ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ఇవ్వాలని.. ఆంధ్రప్రదేశ్, భారతదేశం ఉన్నత స్థాయికి ఎదగాలనే దేవుడి కోరుకున్నట్లు తెలిపారు.



# సమస్యలు వింటూ.. భరోసానిస్తూ..

(మొదటి పేజీ తరువాయి)



కొలిక్కిరాని సమస్యలకు ఒక సమాధానం దొరికింది. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్.. ప్రజల గుండెకు భరోసా ఇచ్చింది. అధైర్య పడొద్దు అండగా ఉంటామంటూ ఎమ్మెల్యే నసీర్ ప్రతి ఒక్కరికీ భుజం తట్టి గుండె ధైర్యమిచ్చారు. ప్రజా దర్బార్ కు వచ్చిన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే ఇచ్చిన కొండంత హామీతో ఆనందంగా తిరిగి వెళ్లారు. ప్రజా దర్బార్ లో సుమారు వంద మందికిపైగా తమ సమస్యలను నివేదించారు. అయ్యా గత ప్రభుత్వంలో అన్యాయంగా పెన్షన్లు,రేషన్ కార్డు తీసేశారు. మళ్లీ ఇప్పించండయ్యా అంటూ ఒకరు. మా కాలనీలో రోడ్లు లేవయ్యా.. మీరే పట్టించుకోవాలి అంటూ మరొకరు. నిలువ నీడ లేక అద్దె ఇళ్లలో అల్లాడుతున్నాం. ఆదుకోండయ్య అంటూ మరొకరు ఇలా సుమారు వంద మందికిపైగా అర్జీలు అందజేశారు. వీటన్నింటినీ ఎమ్మెల్యే నసీర్ సావధానంగా ఆలకించారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ భరోసా కల్పించామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కొద్ది నెలల్లోనే అభివృద్ధి పరుగులు పెడుతోందని తెలిపారు. ఇటు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూనే, మరో వైపు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నామని వెల్లడించారు.

# హరిత హంతకులకు బంపర్ ఆఫర్

(మొదటి పేజీ తరువాయి)

ముక్కలుగా చేసి, రాత్రికి రాత్రే మొద్దులు అమ్ముకునే చెట్ల మాఫియా ఉంది కదా వారేనండీ హరిత హంతకులు.

**భారీ వృక్షాల కోసం వేట..**

మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల్లో పగటి కాలమంతా ఇబ్బందులేని ప్రాంతాలలో చెట్లను ఈ బృందం వెతకడం ప్రారంభిస్తుంది. రెక్కీ అనంతరం సరైన సమయాలు చూసుకొని చెట్లను మిషన్ తో నరికి వేస్తారు. 5, 6 మంది సభ్యులుగా ఉన్న బృందం క్షణాల్లో చెట్లను ముక్కలుగా చేస్తారు. రాత్రికి రాత్రే ఈ మొద్దులను నరసరావుపేట అడితీకి తరలిస్తారు. ఇలా సాఫీగా సాగినంత కాలం అక్రమంగా సొమ్ము చేసుకుంటారు ఈ కలప కింగ్ లు.

**హరిత హంతకులకు బంపర్ ఆఫర్ ఇలా...**

పెదనందిపాడు బ్రాంచ్ కాలపై ఉన్న చెట్లను నరికి నాలుగైదు ట్రాక్టర్ల మొద్దులను నరసరావుపేట అడితీలో అమ్ముతుంటే ఎన్ఎస్పి అధికారులకు తెలియకుండా జరిగిందంటే నమ్మశక్యం కాదు. కచ్చితంగా ఆ శాఖ అధికారుల హస్తం ఉండే ఉంటుంది. స్థానికులు, మీడియా కంట పడనంత కాలం కుమ్మక్కై సొమ్ము చేసుకున్నారు. పత్రికల్లో కథనాలు రావడంతో.. ఆ శాఖ అధికారులు మా హస్తము లేదన్నట్లుగా ఓ ఫిర్యాదును పోలీస్ స్టేషన్లో పడవేశారు. ఫిర్యాదు ఇచ్చినా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాలేదు. ఈ విధంగా హరిత హంతకులకు ఈ రెండు శాఖలు భరోసా కలిపిస్తూ బంపర్ ఆఫర్ ఇస్తున్నారు.



**కోడెల లాంటి నాయకుడు కావాలి**

స్వర్గీయ మాజీ సభాపతి కోడెల శివప్రసాదరావు నరసరావుపేట మార్గంలో వెళ్తున్నప్పుడు కొందరు వ్యక్తులు ప్రధాన రహదారిపై ఉన్న చెట్లను అక్రమంగా నరికి ట్రాక్టర్ పై తరలిస్తుండగా ఆయన గమనించి వాహనాన్ని, వారిని స్టేషన్లో అప్పగించి, కేసు నమోదు చేయించారు. ఇలాంటి నిబద్ధత కలిగిన నాయకులు సమాజానికి ఎంతో అవసరం.

భార్యాభర్తలు గొడవపడి స్టేషన్ కి వస్తేనో, అన్నదమ్ముల, పార్టీ వివాదాలోనో తమ కార్యకర్తలో,కావాల్సిన వాళ్ళో ఉంటే రాజకీయ నాయకులు వారికి వత్తాసు పలికి కేసులు లేకుండా రాజీ కుదుర్చుకోవచ్చు. కానీ పకృతికి నష్టం కలిగిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ.. పచ్చని హరిత వృక్షాలపై గొడ్డలి వేటు వేస్తున్న ఇలాంటి హరిత హంతకులను ప్రోత్సహిస్తే ప్రకృతి కే ప్రత్యక్షంగా హాని చేసినట్లే.

## వార్డు సచివాలయాల వారీగా అనధికార
# కట్టడాలకు అడ్డుకట్ట వేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అనధికార కట్టడాలపై పలు ఫిర్యాదులు అందుతున్నాయని, క్షేత్ర స్థాయిలో ప్లానింగ్ కార్యదర్శులు, టిపిబిఓలు పక్కాగా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి కార్యదర్శి హ్యాండ్ బుక్ లేదా డైరీ మైంటైన్ చేయాలని ఆదేశించారు. సచివాలయం పరిధిలో ప్రతి నిర్మాణం నిబంధనల మేరకే జరగాలని, నిర్మాణం చేసుకునే వారు ప్లాన్ కి దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన కల్గించాలన్నారు. అలాగే నిర్మాణం జరిగిన ప్రతి నిర్మాణంకు ఆస్తి పన్ను విధించేలా అడ్మిన్ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలన్నారు. బహుళ అంతస్తు భవనాలకు కూడా ఓసి వచ్చే వరకు వేచి ఉండకుండా నివాసం ఉండే ప్లాట్ లకు పన్ను విధించాలని ఆదేశించారు. తమ క్షేత్ర స్థాయి పర్యటనల్లో అండర్ అసెస్మెంట్లు, అన్ అసెస్మెంట్లను గుర్తిస్తే సంబందిత అడ్మిన్ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యటనలో డిఈఈ రమేష్ బాబు, ఆర్ఓ మదన్ గోపాల్, ఏసిపి రెహ్మాన్, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అందరికీ సహకరించి ఆలపాటిని గెలిపిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

రూపుమాపి అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళ్లామన్నారు. పట్టణంలోనీ చెరువు ప్రాంతంలోని 10 ఎకరాల పార్కును ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తామన్నారు. పట్టణాన్ని, ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.

ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ కోసం కమ్యూనిటీ భవనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

పట్టభద్రుల కూటమి అభ్యర్థి అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు యరపతినేని నిఖిల్ తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కట్టుకథలల్లి తప్పుడు కేసులా..?

(మొదటి పేజీ తరువాయి)

పెట్టాడట... దానిపై కేసు నమోదైందట.. పోలీసులు వారి ప్రొసీజర్ ఫాలో అయి ఉంటారు... ఇందులో నా ప్రమేయం ఏం ఉంటుంది..? దీనికి, నాకు ఏం సంబంధం ఉంది..?

**- ఇదొక కట్టుకథ..**

సామాజిక కార్యకర్తతో ఎమ్మెల్యే ఫిర్యాదు ఇప్పిస్తాడు. ఎమ్మెల్యే పుల్లారావే తప్పుడు ఫిర్యాదు ఇప్పించారు అని ప్రజలు అనుకుంటారని మరో కుట్రకు శ్రీకారం చుడతారు.ఇదే ఫిర్యాదుతో హైకోర్టులో పిటిషన్ వేస్తారువీరి ఫిర్యాదుపై హైకోర్టు పోలీసులను కేవలం వివరాలు మాత్రమే కోరింది. వివరాలు కోరుతూ ఫిబ్రవరి రెండో వారానికి హైకోర్టు కేసును వాయిదా వేసింది. కానీ దీన్ని దుష్ప్రచారం చేశారు. హైకోర్టు ఆదేశాలను దుర్వినియోగపరుస్తూ ప్రత్తిపాటి పుల్లారావు తోపాటు కొంతమంది సోషల్ మీడియాలో ప్రచారం చేశారు.కోర్టు ఇచ్చిన ఆదేశాలు ఒకటైతే.. హైకోర్టు కేసులు పెట్టాలని ఆదేశించినట్లుగా తప్పుడు ప్రచారం చేసి, ఆ ప్రచారాన్ని అడ్డంపెట్టుకుని పోలీసులతో నాపై అక్రమ కేసులు పెట్టించారు.ఒక కథ అల్లి అక్రమ కేసులు పెట్టాలనే ప్రయత్నంలో హైకోర్టు ఆదేశాలను కూడా దుర్వినియోగం చేశారు

**- అమృత్ పథకం చివరి దశలో ఉంది...**

ఇలా మంచి పనులు చేయడంపై దృష్టి పెట్టండి. ఈ రోజు చిలకలూరిపేట నియోజకవర్గంలో రైతులు పంటలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారు. మీ ప్రభుత్వం పుణ్యమా అని నిత్యావసర ధరలు పెరిగి ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారు.మీ ప్రభుత్వానికి, మీకు ట్యాక్సులు కట్టలేక వ్యాపారులు ఆవేదనలో ఉన్నారు

**ఇవేవీ మీకు పట్టవు.**

మీ పూర్తి దృష్టి రెండు అంశాలపైనే అవి ఏంటంటే.. విడదల రజినిపై, విడదల రజిని కుటుంబసభ్యులపై, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టాలి.. అక్రమ అరెస్టులు చేయాలి రెండో అంశం అక్రమ సంపాదన. జేబులు నింపుకోవడం. అక్రమ కేసులు, అక్రమ సంపాద. మీ ఫోకస్ అంతా ఈ రెండింటిపైనే ఉంది.ఇందులో కనీసం పది శాతమైన ప్రజల సమస్యలపై దృష్టి పెడితే ఈ నియోజకవర్గం బాగుపడుతుంది కానీ ఇవేవీ మీకు పట్టడం లేదు. మేం అధికారంలో ఉన్నప్పుడు, నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలో నేను చర్యలు తీసుకోవాలనుకుంటే...2014-2019 మధ్య మీరు చేసిన అక్రమాలు, మీరు చేసిన పాపాలు, మీరు చేసిన స్కామ్‌లు, వీటిని ప్రశ్నించిన జర్నలిస్టుల మర్డర్ల వరకు... వీటిపై మేం అధికారంలో ఉండగా ఒక్కసారి ఆలోచించి ఉంటే పుల్లారావు మీరు ఏమైపోయి ఉండేవారు. ఇప్పుడు మీరు మాపై అక్రమ కేసులుపెడతారా..?

**మా గొంతు నొక్కేస్తారా..?**

ఈ రోజు మీరు చేస్తున్నది ఏంటంటే.. ఈ నియోజకవర్గంలో జరగని అసాంఘిక కార్యక్రమాలు ఏమున్నాయి..?పేకాట నడుస్తోంది. గ్రానైట్, గ్రావెల్, సెటిల్ మెంట్లు, అక్రమాలు, అన్యాయాలు, బార్‌షాపులు, బెల్ట్‌షాపులు.. చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి.... సూపర్ సిక్స్ హామీలతో ప్రజలు మిమ్మల్ని గెలిపించారు. ఎలా పనిచేస్తారో అని మేం ఎదురుచూస్తున్నాం. అంటూ రజిని తీవ్రస్థాయిలో విమర్శించారు. మమ్మల్ని తప్పుడు కేసుల్లో ఇరికించి.. ఇబ్బంది పెట్టాలని చూస్తే... చర్యకు అదే స్థాయిలో ప్రతి చర్య ఉంటుందనే న్యూటన్ థర్డ్ లా ను గుర్తుంచుకోండి. మా కంటూ ఒక రోజు వస్తుంది.. మా జగనన్న ప్రభుత్వ ఒక రోజు వస్తుంది. ఆ రోజు మీ సంగతి తేలుస్తాం. అంటూ రజిని చిలకలూరిపేట ఎమ్మెల్యే ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు పై ఘాటుగా విమర్శలు గుప్పించారు.

# సంకల్ప బలంతో పాటు నిజాయితీ ఉండాలి

- సినిమా డైరక్టర్, స్క్రీన్ రైటర్ కే.ఎస్.రవీంద్ర (బాబీ) గా మహోత్సవ్‌తో విద్యార్థులకు నూతన అనుభవం
- వర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి విజ్ఞాన్‌లో వైభవంగా ముగిసిన మహోత్సవ్-2కే25
- ఘనంగా "వాయిస్ ఆఫ్ విజ్ఞాన్" మ్యాగజైన్ ఆవిష్కరణ
- క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థి లోకం
- విజేతలకు ట్రోఫీలు, రూ.15 లక్షల నగదు బహుమతులు అందజేత



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మన కలలను సాకారం చేసుకోవడానికి సంకల్ప బలంతో పాటు నిజాయితీ కూడా ఉండాలని సినిమా డైరక్టర్, స్క్రీన్ రైటర్ కే.ఎస్.రవీంద్ర (బాబీ) అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్ శనివారం అంగరంగ వైభవంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినిమా డైరక్టర్, స్క్రీన్ రైటర్ కే.ఎస్.రవీంద్ర (బాబీ) మాట్లాడుతూ మనం జీవితంలో ముందుకు వెళ్లాలంటే అల్లరితో పాటు క్రమశిక్షణ కూడా ఉండాలన్నారు. మీకు ఏ రంగంలో ఇష్టం ఉంటే ఆ రంగంలోకి వెళ్లిపోండని విద్యార్థులకు సూచించారు. మీ సంకల్పంలో నిజాయితీ ఉంటే అనుకున్నది తప్పకుండా జరిగి తీరుతుందన్నారు.

**ఉత్సాహం ఉరిమింది. క్రీడా సంద్రంలో యువత తడిసి ముద్దయింది. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అదరహో అనిపించారు. కళాకారుల సందడి, క్రీడాకారుల అత్యుత్తమ ప్రదర్శనలతో చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ మరోసారి ఆటల మైదానంలో తనదైన ముద్రను చాటుకుంది. యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి మహోత్సవం శనివారం ఘనంగా ముగిసింది. ఆటల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ట్రోఫీలను, రూ.15 లక్షల నగదు బహుమతులను అందజేశారు..**

### మిమ్మల్ని మీరు నిరూపించుకోండి

2024 పారాలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్, ఇండియన్ పారా పిస్టల్ షూటర్, అర్జున అవార్డీ రుబినా ఫ్రాన్సిస్ మాట్లాడుతూ విద్యార్థులను కోరారు. జీవితంలో మొదటగా మిమ్మల్ని మీరు నిరూపించుకోవాలని 2024 పారాలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్, ఇండియన్ పారా పిస్టల్ షూటర్, అర్జున అవార్డీ రుబినా ఫ్రాన్సిస్ అన్నారు. తాను పారాలింపిక్స్‌లో పతకం సాధించడానికి తల్లిదండ్రులు, కోచ్‌లు ఎంతగానో ప్రోత్సాహం అందిచారని తెలియజేసారు. జీవితంలో ఎప్పుడు కూడా మీ ప్రయత్నాన్ని విరమించుకోవద్దని విద్యార్థులకు సూచించారు. తాను 10వ తరగతి నుంచి స్పోర్ట్స్ జర్నీను ప్రారంభించానని వెల్లడించారు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో 7వ స్థానంలో నిలిచినప్పుడు 6 నెలల పాటు కుంగుబాటుకు గురయ్యానని పేర్కొన్నారు. దానిని నుంచి త్వరగా కోలుకుని 2024 పారిస్‌లో జరిగిన పారాలింపిక్స్‌లో దేశానికి బ్రాంజ్ మెడల్ తీసుకురాగలిగానన్నారు.

### మహోత్సవ్‌తో విద్యార్థులకు నూతన అనుభవం :

విజ్ఞాన్స్ మహోత్సవ్ ద్వారా విద్యార్థులకు నూతన అనుభవం పొందే అవకాశం లభించిందని వర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి (ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓఎస్) అన్నారు. అంతేకాకుండా లీడర్‌షిప్





మరియు టీమ్ వర్క్ నేర్చుకోవడం, వివిధ కళా మరియు సాంకేతిక రంగాలలో మెరుగుదల, దేశవ్యాప్తంగా ఉన్న ఇతర కళాశాల విద్యార్థులతో ఇంటరాక్షన్ పెరుగుతుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా నృత్యం, పాటలు, డ్రామా, ఫ్యాషన్ షో లాంటి ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతను వెలుగులోకి వస్తాయన్నారు. క్రీడలు – క్రికెట్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, మరియు ఇతర క్రీడలు విద్యార్థులలో స్పోర్ట్స్‌మాన్‌షిప్‌ను పెంపొందిస్తాయన్నారు.

### ఘనంగా "వాయిస్ ఆఫ్ విజ్ఞాన్" మ్యాగజైన్ ఆవిష్కరణ

విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ప్రతిరోజు జరిగే కార్యక్రమాలు, జాతీయ, అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు, వర్క్‌షాప్‌లు, అవగాహన ఒప్పందాలు, సెలబ్రిటీ ఇంటర్వ్యూలు, అతిథి ఉపన్యాసాలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, ఇండస్ట్రీ ప్రముఖుల ఉపన్యాసాలు, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్లు, స్నాతకోత్సవాలు, ఫెస్ట్‌లు, స్పోర్ట్స్, స్టూడెంట్స్ యాక్టివిటీ క్లబ్స్, ఇతర సామాజిక కార్యక్రమలు వంటి వాటిని సమూహారంగా ఒకచోటికి చేర్చి విద్యార్థులకు అందజేయడమే లక్ష్యంగా రూపొందించిన " వాయిస్ ఆఫ్ విజ్ఞాన్ " మ్యాగజైన్‌ను అతిథులు ఆవిష్కరించారు.

### ం విజ్ఞాన్ మహోత్సవ్ 2కే25 విజేతలు

జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా మొత్తం 80 ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విలువైన నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందించారు. మహోత్సవ్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన క్రికెట్ చాంపియన్‌షిప్‌లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు విజేతగా నిలిచి రూ.50 వేల నగదు బహుమతి సాధించింది. రన్నరప్‌గా నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజ్ జట్లు నిలిచాయి. మహిళల వాలీబాల్‌లో జీఈసీ కాలేజ్ ( మొదటి స్థానం ), ఎస్వీసీఈ (రెండోస్థానం) సాధించాయి. బాస్కెట్‌బాల్‌లో కేఎల్‌యూ (మొదటి స్థానం), మోహన్‌బాబు యూనివర్సిటీ (రెండోస్థానం) సాధించాయి. కబడ్డీలో వీఎన్ఆర్ వీజేఐటీ (మొదటి స్థానం), ఎస్వీసీ ( రెండోస్థానం )లో నిలిచాయి. ఖోఖోలో అనురాగ్ యూనివర్సిటీ ( మొదటి స్థానం ), జీ.నారాయణమ్మ ఇంజినీరింగ్ కాలేజీ ( రెండోస్థానం ) నిలిచాయి.

### వందకుపైగా విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు

మహోత్సవ్‌లో పాల్గొనేందుకు పలు రాష్ట్రాలకు చెందిన వందకుపైగా యూనివర్సిటీలు, కళాశాలల నుంచి విద్యార్థులు తరలివచ్చారు. 50వేల మందికి పైగా విద్యార్థులు ఆయా క్రీడాంశాల్లో పాల్గొన్నారు. సర్టిఫికెట్లు, మెమెంటోలతో పాటు రూ.15 లక్షల విలువైన నగదు బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి ( ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓఎస్), వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.








# ఢిల్లీ ప్రజల అపూర్వ తీర్పు : బిజెపి మండల అధ్యక్షుడు పగడాల



**నూజెండ్ల మేజర్ న్యూస్:–**

దేశ రాజధాని ఢీల్లీ ఎన్నికల్లో బీజేపీ కి పట్టం కట్టిన ప్రజలు అపూర్వ తీర్పు ఇచ్చారని బీజేపీ మండల అధ్యక్షులు పగడాల లక్ష్మీనారాయణ తెలిపారు. 48 శాతం ఓట్లతో 48 ఎంఎల్ఏ సీట్లును బీజేపీ అఖండ విజయాన్ని కట్టబెట్టి ఢిల్లీ అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. ఢిల్లీ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియ జేశారు. దేశ ప్రజలు మోడీ రూపంలో ఒక బలమైన నాయకత్వాన్ని, సమగ్ర అభివృద్ధి నీ ఆకాంక్షిస్తున్నారు అనడానికి ఢిల్లీ ఎన్నికలు నిదర్శనమన్నారు.అవినీతి పునాదులు పై నిర్మిత మైన ఆప్ పార్టీ, అవినీతి,బంధు ప్రీతి,తీవ్రవాద భావజాలంకి ఢిల్లీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో మునిగి పోయే నావ,కాంగ్రెస్ పార్టీ తో దేశం లో ఏ పార్టీ పొత్తు పెట్టు కున్నా ఓడిపోవటం కాయమని అభిప్రాయపడ్డారు.

---

# ఢిల్లీ ఎన్నికలు ప్రతిపక్షాలకు గుణపాఠం కావాలి

**- జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి**

గుంటూరు మేజర్ న్యూస్ :

ఢిల్లీ ఎన్నికల ఫలితాలు ప్రతిపక్ష పార్టీలకు ఇండియా కూటమికి కనువిప్పు కలగాలని, గుణ పాఠాలు నేర్చుకోవాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి ఈనెల 8వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. అవినీతి మయంగా మారిన రాజకీయ పార్టీల నేతలపై భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం సిబిఐ, ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఇన్కమ్ టాక్స్ లను పురిగొల్పి, భయపెట్టి రాజకీయ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీతో హర్యానా, ఢిల్లీ ఎన్నికలలో పొత్తు పెటుట్కోవడానికి నిరాకరించడానికి అరవింద్ కేజ్రీవాల్ జైలు నుండి బయటకు రావడానికి గల సంబంధాన్ని ప్రజలు గమనించాల న్నారు. ఎంఐఎం బి ఎస్ పి పార్టీలు ప్రతి ఎన్నికల్లో విడిగా పోటీ చేస్తూ ముస్లిం ఓటర్లను దళిత ఓటర్లను ఆకర్షించి ముస్లిం ఓట్లు ఇండియా కూటమికి పడకుండా చేసి బిజెపి రాజకీయ లబ్ధి పొందుతుందన్నారు. జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఉమర్ అబ్దుల్లా పేర్కొనట్లుగా ఇండియా కూటమి ఘర్షణ పడుతూ ఉంటే బిజెపి రాజకీయ లబ్ధి పొందుతుందన్నారు. వాజ్ పాయ్, ఆద్వానీల నేతృత్వంలో ఉన్న బిజెపి నేడు లేదని నేడు మోడీ, అమిత్ షా ల నేతృత్వంలో అధికారం పొందటమే లక్ష్యంగా పనిచేస్తూ సిబిఐ, ఈడి, ఐటీ లను ఆయుధాలుగా ఉపయోగిస్తుందన్నారు. వేలాది కోట్ల రూపాయల



కుంభకోణాలు చేస్తున్న ఆదానీ, అంబానీలను, వేలాది కోట్ల రూపాయల అవినీతిపరులైన రాజకీయ నేతలను బిజెపిలో చేర్చుకుని వారికి రక్షణ కవచంగా ఉపయోగ పడుతుందన్నారు. గాంధీజీ, నెహ్రూ లాంటి వారిని దేశద్రోహులుగా సోషల్ మీడియాలో చిత్రీకరిస్తూ దేశద్రోహులను, అవినీతి పరులనూ బిజెపిలో చేర్చుకుంటుందన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులను పదవీ విరమణ చేసిన వెంటనే రాజ్య సభ సభ్యులుగా, గవర్నర్లుగా నియమిస్తూ రాజ్యాంగబద్ధ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంద న్నారు. ఎన్నికల కమిషనర్ల ఎంపిక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించి సీనియర్ కేంద్ర మంత్రిని పెట్టడం ద్వారా ఎన్నికల కమిషనర్ల నియామకం రాజకీయంగా మారిందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశంలో లౌకిక, సోషలిస్ట్ దృక్పథం, ఫెడరల్ వ్యవస్థలను కాపాడాలంటే బిజెపి యేతర పార్టీలన్నీ ఐక్యం కావాలని, ఇండియా కూటమి బలపడాలని జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ భావిస్తుందన్నారు.

# బీజేపీ కార్యకర్తల ఆనందోత్సవాలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ఆ పార్టీ నాయకులు నగరంలోని బీజేపీ కార్యాలయం ఎదుట ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీపై విసుగు చెంది బీజేపీకి పట్టం కట్టారన్నారు. కార్యకర్తల కృషితో ఢిల్లీలో బీజేపీ జెండా ఎగరవేయడంతో దేశవ్యాప్తంగా కార్యక ర్తలు ఆనంద ఉత్సవాలను జరుపుకుంటున్నారన్నారు. కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో దేశంలో రాబోయే మరిన్ని ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేయాల న్నారు. 27 సంవత్సరాల తర్వాత బీజేపీకి అధికారం ఇచ్చిన ఢిల్లీ ప్రజలకు



వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, రాష్ట్ర వీవర్ సెల్ కన్వీ నర్ జగ్గారపు శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తులిమిల్లి రామకృష్ణ, నాయకులు జవ్వాది అమ్మయ్య చౌదరి, తులిమిల్లి శ్రీనివాసరావు, మునగాల నాగేశ్వరరావు, టంకసాల ఈశ్వర నాయుడు, వాసం శ్రీనివాసరావు, అందే శివశంకరరావు, కోవెలకారు రాకేష్ జీ, పడమటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | | |
|---|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | షేక్ లాల్ అహ్మద్<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9676743627 | |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 | |
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పొన్నూరు రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |

## వైభవంగా జ్ఞాన సాయి, అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి చైతన్య నగర్ రేవేంద్రపాడు సెంటర్లోని శ్రీ జ్ఞాన సాయి బాబా దేవాలయ పదవ వార్షికోత్సవం, శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయ తొమ్మిదవ వార్షికోత్సవ మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. బాబా వారికి తెల్లవారుజామున కాకడ హారతితో పూజలు ప్రారంభమయ్యాయి, విఘ్నేశ్వర పూజ, అభిషేకం, వస్త్రాలంకరణ, అర్చనలు, మంత్రపుష్పం పూజలు నిర్వహించారు. అభయాంజనేయ స్వామి వారికి విశేష అలంకరణ, శిఖర కలశ కుంబాభిషేకం, కృష్ణుడు, నాగ దేవతలకు పూజలు నిర్వహించారు. గ్రామ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వేలాది మంది పాల్గొని బాబాను, స్వామివార్లను దర్శించుకుని పూజలు జరిపారు. దీంతో దేవాలయం ప్రాంతం భక్తులతో కిక్కిరిసిపోయింది. సుమారు పదివేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మందిరం వద్ద ఏర్పాటు చేసిన కోలాటం, కూచిపూడి నాట్యం తదితర సాంస్కృతి కార్యక్రమాలు పలువురి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు తదితర ప్రముఖులు పాల్గొని స్వామివార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సైకం శివయ్య, కంచర్ల సుబ్బారావు, చిట్టిబొమ్మ వెంకట్రామయ్య, పూరేటి ఏసుబాబు, నాగళ్ళ వెంకట్రావు, కే సత్యనారాయణాచార్యులు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, సైకం నారాయణ వర్మ, శివాజీ, కృష్ణ, ఓదూరు రత్తయ్య, నాగళ్ళ రామకృష్ణ, వేలువల ప్రభాకర్, తేలప్రోలు వీరయ్య చౌదరి, సయ్యద్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మాదిగల వ్యతిరేక పార్టీ

### డొక్కాపై వైసిపి నేత మందపాటి వ్యాఖ్యలకు మాదిగ నేతల ఖండన



గుంటూరు మేజర్ న్యూస్ : వైసీపీ మాదిగల వ్యతిరేక పార్టీ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మానుకొండ శివప్రసాద్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు దర్శనపు శ్రీనివాస్ లు అభి వర్ణించారు. శనివారం గుంటూరు నగరంలోని అమరావతి బుక్ హౌస్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానుకొండ శివప్రసాద్ దర్శనం శ్రీనివాస్ లు మాట్లాడుతూ మందపాటి శేషగిరిరావు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా మని తెలిపారు. వైసీపీ పార్టీలో వేధింపులు, తీవ్రమైన అవమానాలు భరించలేకే డొక్కా మాణిక్య వరప్రసాద్ పార్టీ మారిన సంగతి అందరికీ తెలిసిందేనాన్నారు. వ్యక్తిగతంగా మందపాటి కి కూడా ఈ విషయం తెలిసిందేనన్నారు. మందపాటికీ చిత్తశుద్ధి ఉంటే మాదిగల పట్ల వైసిపి వైఖరి జగన్ తో చెప్పించాలన్నారు. జగన్ మాదిగల ద్వేషి కాదా అని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ కార్పొరేషన్ ను మాదిగ కార్పొరేషన్, మాల కార్పోరేష న్, రెల్లి కార్పొరేషన్ లు గా పెట్టి వాటికి ఒక్క పైసా కూడా నిధులు ఇవ్వని విషయం అందరికీ తెలిసిందే నన్నారు. ఈ విషయం ఒక్కసారైనా మందపాటి మాట్లాడారా అని ప్రశ్నించారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే జగన్ తో వర్గీకరణ పై వైసీపీ వైఖరిని మీడియా ద్వారా చెప్పించా లన్నారు.వర్గీకరణ విషయంలో మాట్లాడుతున్న డొక్కాను విమర్శించటం అజ్ఞానమ న్నారు.మాదిగ జాతి నిన్ను క్షమించదని, మందపాటి ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో మాల మాదిగలకు సగం సగం సీట్లు ఇప్పించగలరా అని ప్రశ్నించారు. వైసీపీ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ. వైసీపీ పార్టీలో మాదిగలకు జరిగిన అన్యాయంపై ఏనాడైనా నువ్వు మాట్లాడావా అని ప్రశ్నించారు. మందపాటిని వైసిపి అద్దె మైకంగా వాడుకుంటు%శీ%దని ఏద్దేవా చేశారు. ఇప్పటికైనా మందపాటి నిజాలు తెలుసుకొని మాట్లాడాలని కోరారు ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు పాలకాయల వెంకట్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కానుమోలు సురేష్ లు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి గెలుపు వెనుక చంద్రబాబు కృషి ఉంది



**గుంటూరు మేజర్ న్యూస్ :**

ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయం వెనుక విజన్ ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారమే కీలకపాత్ర పోషించిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు శనివారం ఆయన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రచారంతో అక్కడ విజయ బావుటా ఎగరవేసిందని చెప్పారు కూటమి నాయకులు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ల ప్రభావం తో మహారాష్ట్ర ఢిల్లీ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు ఢిల్లీలోని చాదర్ విశ్వాస నగర్ సంఘం విహార్ సవద్ర నియోజకవర్గాల్లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారం చేశారని తెలిపారు ఆయన ప్రచారం అక్కడి తెలుగు వారిపై ప్రభావం చూపిందన్నారు బిజెపి వలన లభించే సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారని అదేవిధంగా ఆప్ పార్టీ వల్ల జరిగిన నష్టాన్ని తెలిపారని చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాలకు ఆకర్షితులైన ప్రజలు బిజెపికి ఓటు వేశారని ఆయన ఈ గెలుపులో కీలకపాత్ర పోషించారని చెప్పారు దీనిని బట్టి విజన్ ఉన్న నాయకుల్ని ప్రజలు గుర్తుంచుకుంటారని తెలిపారు.

# ఈనెల 15న భద్రావతి సమేత భావనాఋషి స్వామి



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

కొత్త మంగళగిరిలోని నాంచారమ్మ ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ భద్రావతి సమేత భావన ఋషిస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం ఈనెల 15వ తేదీన అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. శనివారం నగరంలోని నాంచారమ్మ ప్రాంగణం దేవాలయం వద్ద శ్రీ భద్రావతి సమేత భావనఋషి స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ గణపతి పూజ అఖండ దీపారాధన, అనంతరం ఉత్సవమూర్తులను సన్నాయి మేళతాళాలతో స్థానిక రెండు రామ మందిరాల వద్దకు తోడుకొని ఊరేగింపుగా వెళ్ళటం జరుగుతుందని తెలిపారు.అదేరోజు సాయంత్రం ఐదు గంటలకు సర్వదేవతా మండపారాధన, అంకురారోపణ జరుగుతుందని తెలిపారు. ఈనెల 14వ తేదీ శుక్రవారం ఉదయం 6 గంటలకు స్థానిక రెండు రామ మందిరాల వద్ద శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామివార్లను పెళ్లి కుమారుని గా అలంకరించి సాయంత్రం ఐదు గంటలకు గణపతి పూజ మూలమూర్తి హోమం, ద్వాజారోహణం, అనంతరం తీర్థప్రసాదాలు వితరణ జరుగుతుందని తెలిపారు. శనివారం సాయంత్రం 5 గంటలకు శ్రీ భద్రావతి సమేత స్వామి వార్ల ను పులి వాహనంపై అలంకరించి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈనెల 23వ తేదీన 30 వేల మంది భక్తులకు అన్నదానం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చింతక్రింది కనకయ్య, ఉపాధ్యక్షులు గుత్తికొండ ధనుంజయరావు, ప్రధాన కార్యదర్శి దామర్ల కుబేర స్వామి, కోశాధికారి గంజి రవీంద్రనాథ్,సహాయ కార్యదర్శి మునగపాటి వెంకటేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు, వంగర లక్ష్మయ్య, కొల్లి ప్రసాదు, సభ్యులు సందుపట్ల భూపతి,దామర్ల మోహన్,కొల్లి శివాజీ ,దామర్ల కనక లింగేశ్వరరావు, నందం బాబురావు, వెనిగళ్ళ హనుమంతరావు, కొల్లి వేణు, తదితరులు పాల్గొన్నారు..

# ఢిల్లీ గెలుపుపై జిల్లా బీజేపీ కార్యాలయంలో స్వీట్లు పంపిణి



**గుంటూరు మేజర్ న్యూస్:**

ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో గత 12 సంవత్సరాలుగా అధికారంలో ఉండి కనీసం అక్కడ అభివృద్ధి గాని మౌలిక వసతులను గాని ఏర్పాటు చేయకపోవడం వల్ల వారు ప్రజల ఆగ్రహానికి గురయ్యారని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు జూపూడి రంగరాజు అన్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎలక్షన్స్‌లో భాంతీయ జనతాపార్టీ విజయకేతనం ఎగరవేసిన సందర్భంగా జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి సుబ్బారావు నిర్వహణలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీ లో బిజెపి గెలిచిన సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూపూడి మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీకి ఢిల్లీలో అధికారం ఇస్తే అక్కడ సమస్యలు పట్టించుకోకుండా రాష్ట్ర ప్రజల డబ్బులతో మద్యం వ్యాపారం చేసారని అందు వల్లనే ప్రజల అభిమానం కోల్పోయారన్నారు. ఈసందర్భంగా యడ్లపాటి స్వరూపరాణి కొత్తూరు వెంకట సుబ్బారావులు మాట్లాడుతూ ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో 47 స్థానాల్లో స్పష్టమైన ఆధిక్యం కనబరిచి కమలం పార్టీ గెలుపు ఖాయం చేసుకుందన్నారు. ఢిల్లీ ప్రజలకు బిజెపి గుంటూరు జిల్లా కృతజ్ఞతలు తెలియజేస్తూ, బిజెపి గుంటూరు జిల్లా కార్యాలయంలో బిజెపి నాయకులు కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి సుబ్బారావు నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో పాలపాటి రవికుమార్, కొక్కెర శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర మీడియా కో కన్వీనర్ వెలగలేటి గంగాధర్, మంత్రిసుగుణ, పద్మనాభం, కన్నా రవీదేవరాజ్, షేక్ రఫీ, కంతెటి బ్రహ్మయ్య, దారా అంబేద్కర్, తుల్లిమిల్లి శ్రీనివాస్, నరేంద్రషా, కంచర్ల రాజేష్, మలిశెట్టి పవన్, రమణ, వెంకటేష్ యాదవ్, నాగమల్లేశ్వరి, తోట శ్రీనివాస్, సురేష్ జైన్, నరసింహమూర్తి, రాకేష్ జీ, రమాదేవి, విమలాదేవి, జితేంద్ర గుప్తా, బదరి నారాయణ, సాదు రామకృష్ణ, షేక్ బిలాల్, గౌస్ పీరా పెద్దఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉన్నతంగా ఆలోచించండి ఉత్తమ ఫలితాలు సాధించండి

## • ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మనోజ్ కే అరోరా

### • ఘనంగా జెమ్స్ పబ్లిక్ స్కూలు వార్షికోత్సవ వేడుకలు



**గుంటూరు,మేజర్ న్యూస్**

విద్యార్థులందరూ బాల్యం నుంచే విభిన్నంగా ఆలోచించే అలవాటును పెంచుకోవాలని తలదించి చదువు – నిన్ను తల ఎత్తుకునేలా చేస్తా" అన్న పుస్తకం పిలుపుని సవ్యంగా అర్థం చేసుకుని చక్కగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్.ఆర్ ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మనోజ్ క అరోరా విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జెమ్స్ పబ్లిక్ స్కూలు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మనోజ్ క అరోరా, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ శేఖర్ బాబు గడ్డం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం చెప్పినట్లు భవిష్యత్తు గురించి బంగారు కలలు కని వాటిని సాకారం చేసుకోవాలని సూచించారు. ఆలోచనలు ఉన్నతంగా ఉండి ఆచరణకు సంబంధించిన సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సిద్ధించక మానదని ఆయన స్పష్టం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో ఏం కావాలన్నది ఇప్పుడే నిర్ధేశించుకుని దానికి అనుగుణంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. అన్ని అంశాలపై విద్యార్థులు అవగాహన సాధించి పరిపూర్ణ వ్యక్తిగా మారి సమాజాని మంచి చేయాలని అన్నారు. ఇష్టమైన రంగాన్ని గుర్తించి లక్ష్యంగా ఎంచుకుంటే విజయం తప్పకుండా వరిస్తుందని తెలిపారు. చదువులో గొప్పగా రాణించాలంటే విద్యార్థులు సంతోషంగా ఉండాలని పాఠశాలలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలకు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. ప్రస్తుతమున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు విభిన్న ఆలోచనలు, క్రియేటివిటీతో ముందుకు సాగాలని సూచించారు. జీవితంలో ఎప్పుడు కూడా సెల్ఫ్ రెస్పెక్ట్, ఇంటిగ్రిటీ విషయంలో కాంప్రమైజ్ అవ్వద్దన్నారు. మనం చేసే పనులు మన తల్లిదండ్రులు గర్వపడేలా ఉండాలన్నారు. దేశం మీలాంటి యువత కోసమే ఎదురుచూస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా జెమ్స్ పబ్లిక్ స్కూల్లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలు విద్య బోధనలు, ప్రత్యేక కార్యక్రమాలను ముఖ్య అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ప్రత్యేకంగా అలరించాయి. ఈ సందర్భంగా విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథులచే బహుమతులను ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జెమ్స్ పబ్లిక్ స్కూలు ప్రిన్సిపాల్ ప్రసన్న జాయ్, మేనేజర్ మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయులు, స్కూలు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ఓటర్లతో మమేకమవుదాం

**ఆదోని ఎమ్మెల్సీ బిటి. నాయుడు**

**తెనాలి, మేజర్ న్యూస్**

నియోజకవర్గంలోని పట్టభద్రులను చైతన్య పరుస్తూ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ భారీ విజయం సాధించేలా శ్రేణులను కలుపుని ముందుకు వెళదామని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నియోజక వర్గ ఇంచార్జ్ ఆదోని ఎమ్మెల్సీ బిటీ. నాయుడు పేర్కొన్నారు. ఈనెల 27న కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ నేపద్యంలో శనివారం టిడిపి కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జ్ ఆదోని ఎమ్మెల్సీ బిటి నాయకుడు మాట్లాడుతు తెనాలి పట్టణ, రూరల్, కొల్లిపర మండల ఎన్నికల బాద్యుల, క్షేత్ర స్థాయి, కార్యచరణ విషయంలో అనుసరించాల్సిన వ్యూహరచనలో సమిష్టిగా పనిచే యాలన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి 30 ఓట్లకు ఒకరిని ప్రతినిధిగా ఏర్పాటు చేసుకున్న అదనంగా పదిమందికి ఒకరు చొప్పున ఓటర్లతో మమేకమవుతూ వారిని చైతన్య పరుస్తూ పోలింగ్ రోజు ఓటు నమోదు అయ్యేలాగా కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు బొంతు శివ సాంబి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండేల వెంకట్రావు, రాష్ట్ర కృష్ణ బలిజ సంఘం మహిళా నాయకురాలు కావేటి సామ్రాజ్యం, పద్మశాలి సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, రాష్ట్ర మైనార్టీ సంఘం నాయకులు మహమ్మద్ కుద్దూస్, పట్టణ పార్టీ అధ్యక్షులు తాడి బోయిన హరిప్రసాద్, కొల్లిపర మండల పార్టీ అధ్యక్షులు భీమవరపు చిన్న కోటిరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి రావి కృష్ణమోహన్, మున్సిపల్ కౌన్సిలర్లు దివి అనిత, బోయపాటి అరుణ, అన్నం పిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## 10 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

**- జిల్లా విద్యాశాఖాధికా రి సి.వి. రేణుక**

**గుంటూరు మేజర్ న్యూస్ :**

జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ఈ నెల 10 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భముగా గుంటూరు జిల్లాలోని అన్ని యాజమాన్య (ప్రభుత్వ, ప్రైవేటు) పాఠశాలల్లో ఉప విద్యాశాఖాధి కారులు, మండల విద్యాశాఖాధి కారులు ప్రధానోపాధ్యాయులు విస్తృత ప్రచారం నిర్వహించాలని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికా రి సి.వి. రేణుక ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలోని అన్ని పాఠశాలల జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం గురించి పాఠశాల అదే రోజు అసెంబ్లీలో చర్చించాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశా ఖాధికా రులు తమ పరిధిలో ఉన్న ఎఎన్ యం లేదా మెడికల్ ఆఫీసర్ల సమన్వయంతో ది.07-02-2025 ఆల్బండోజోలు మాత్రలు పొంది ది.10-02-2025న విద్యార్థులకు మధ్యాహ్న భోజన తీసుకున్న 15 లేక 30 నిమిషాల తరువాత పంపిణీ చేయాలని ఎవరైనా విద్యార్థులు గైర్హాజరైతే ది.17-02-2025 న పంపిణీ చేయాలని సంబంధిత మండల విద్యాశాఖాధికా రులు నోడల్ అధికారులుగా వ్యవహరించి ఆ మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలతో సహా జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం విజయవంతం చేసే విధముగా కృషి చేయాలని ఈ విషయములో జిల్లాలోని ఉప విద్యాశాఖాధికారులు మండలం విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యా యులు సంబంధిత మెడికల్ సిబ్బందితో సమన్వయం చేసుకొని జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి, సి. వి. రేణుక తెలియజేశారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు



నూజెండ్ల మేజర్ న్యూస్:– మాఘమాసం పురస్కరించుకొని శనివారం భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా నూజండ్ల గ్రామంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ మరియు శ్రీ ప్రసన్న ఆంజ నేయస్వామి దేవస్థానంలో స్వామివారికి పంచామృతభిషే కార్యక్రమం విష్ణు సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణ తోమాల సేవ ఆకు పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి భక్తులు భక్తిశ్రద్ధలతో పారాయణాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.హరే రామ సంకీర్తన భజన కార్యక్రమం నిర్వహించారు.

## జనాభా దామాషాలో నామినేటెడ్ పోస్టులభర్తీ పై హర్షం..

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు..**



పెదకాకాని మేజర్ న్యూస్: గత ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో బీసీలు మైనారిటీలకు కలిపి 29 శాతం కేటాయించాలని తెచ్చిన చట్టాన్నిరద్దుచేసి బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వారి జనాభా దామాషాలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలలో 34 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనుకున్నట్లే, నామినేటెడ్ పదవుల్లో కూడా 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చేలా చట్టం చేయాలని,బీసీ కులాలకు వారి వారి జనాభా దామాషా మేరకు పదవులు కేటాయించేలా నిర్ణయం తీసుకోవడం సంతోషదాయకమన్నారు. నామినేటెడ్ పదవుల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ లైన బహుజన వర్గాలకు 50 శాతం ఇవ్వాలని మంత్రిమండలి నిర్ణయం తీసుకుందన్నారు. అలా కాకుండా నామినేటెడ్ పదవుల కేటాయింపు రాష్ట్ర మంత్రి మండలి చేతుల్లో ఉంటుంది కాబట్టి, రాష్ట్ర జనాభాలో 85 శాతం గా ఉన్న బహుజన వర్గాలకు వారి జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కేటాయించాలని, అందులో బీసీలకు 50 శాతం ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు గైకొనాలని కేసన కోరారు. ఔత్సాహిక బీసీ పారిశ్రామికవేత్తలను,మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా,పరిశ్రమల వ్యవస్థీకృత నిర్మాణం,దాని నిర్వహణలకు సబ్సిడీ రుణాలతో పాటు,నైపుణ్య శిక్షణ ఇచ్చి, చక్కటి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి,లాభాల బాటలో సంస్థలు నడిచేలా, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. అన్నా క్యాంటీన్లతో పాటు,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక అమలుకు కృషి చేయాలన్నారు. పాఠశాలల మధ్యాహ్న భోజన పథకానికి, అన్ని బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రభుత్వ వసతి గృహాలలో,నాణ్యమైన పోషక విలువలు కలిగిన సన్నబియ్యంతో, ప్రాంతాలవారీగా పంపిణీ చేయాలనుకోవడం ఎంతగానో దోహదపడుతుందని శంకరరావు ప్రభుత్వాన్ని ప్రశంసించారు.

### హ్యాండ్ రైటింగ్ పోటీలలో గెలుపొందిన వారికి

# బహుమతులు అందజేత



**గుంటూరు మేజర్ న్యూస్ :**


వి. రామ్మోహన్రావు క్యాలిగ్రఫీ టీమ్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీలు శనివారం గుంటూరు అమరావతి రోడ్డు నందు హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో జరిగాయి. కార్యక్రమంలో దాదాపు 500 మంది పాఠశాల విద్యార్థులు హ్యాండ్ రైటింగ్ పోటీలలో పాల్గొన్నారు. పోటీలు నాలుగు స్థాయిలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సిలేషన్ బహుమతులు వరుసగా రూ. 2000,1500, 1000, 500 చొప్పున విజేతలకు అందించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉర్దూ డి.ఐ, ఎం.డి. ఖాసీం మాట్లాడుతూ చేతిరాత నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా మన జీవితాలనే మార్చుకోవచ్చు అని అన్నారు. అందమైన చేతిరాత కృషితో అందరికీ సాధ్యమే అని క్యాలిగ్రఫీ టీం ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నిరూపించిందని, వీరు పలు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరో ఉపాధ్యాయులకు విద్యార్థులకు చేతిరాత నైపుణ్యాలు అభివృద్ధి పరచుకోవడంలో దోహదపడ్డారని కొనియాడారు. కార్యక్రమ నిర్వాహకులు వి. రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాలిగ్రఫీ శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకొని తమ చేతిరాత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ చేతిరాత నైపుణ్య పోటీ కార్యక్రమానికి హాజర్కెన ప్రతి ఒక్క విద్యార్థికి ప్యాడ్, పెన్ను పార్టిసిపేసన్ సర్టిఫికెట్ ఉచితంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దీవెనలు ప్రజలపై మెండుగా ఉండాలి


## మహాశివరాత్రి ఏర్పాటుపై ఎమ్మెల్యే యరపతినేని సమావేశం

మాచవరం, మేజర్ న్యూస్

మాచవరం మండలం మొర్జంపాడు గ్రామం సమీపంలోని భ్రమరాంబా సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ను ఆలయ పూజారి వేదమంత్రాలతో స్వాగతం పలికారు. తదుపరి యరపతినేని శ్రీనివాసరావు స్వామివారికి



పంచామృతాలతో అభిషేకం నిర్వహించి అనంతరం పూజా కార్యక్రమం భక్తితో వహించారు. త్వరలో జరగనున్న మహాశివరాత్రి వేడుకలకు ఏర్పాట్లపై ఆలయ కమిటీతో సమావేశం నిర్వహించారు. మహాశివరాత్రి వేడుకలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని వారికి సూచించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 69వ కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయస్థాయి వృర్ధబల ప్రదర్శన పోటీలను ప్రారంభానికి ఆయన వచ్చిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్తలు మండాది హరినాథ్ బ్రదర్స్, టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, మాజీ మండల కన్వీనర్ లు యం.వెంకటేశ్వర్లు, కే .కృష్ణ మూర్తి, వై.రామారావు,యారసి వెంకట్రారావు, జి. వి. ర్. చౌదరి నాయకులు మండల ప్రధాన కార్యదర్శి ఖాజావలి,దున్న చెన్నయ్య చౌదరి, గుర్రం రామారావు,వెంకటేశ్వర్లు గడిపూడి శ్రీకాంత్ రాంబాబు, మాలపాటి మల్లయ్య సర్పంచులు ఎల్ శివ పార్వతి సాంబశివరావు యామని రామారావు, గుదే రామారావు, పి నరసింహారావు, పి .నరేంద్ర,



ఎంపీటీసీ షేక్ చిన్న సైదా, షేక్ అస్సాన్వలి ఎస్ శ్రీనివాసరావు కే. సివిరి బాబు కే కోటేశ్వరరావు, శివ బడుగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడులో మొర్జంపాడు తిరణాలకు ప్రత్యేకత

### జాతిస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మాచవరం, మేజర్ న్యూస్**

పల్నాడు ప్రాంతంలోని మొర్జంపాడు తిరునాళ్లకు ఒక ప్రత్యేకత ఉందని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మొర్జంపాడు లో వేంచేస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 69వ కళ్యాణ మహోత్సవ సందర్భంగా జాజిస్తాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలను గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొర్జంపాడు అందరూ కలిసి గత 69 సంవత్సరాలుగా



కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరుగుతుందన్నారు. జత పండ్ల విభాగంలో బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం సంతమాగులూరు గ్రామానికి చెందిన వజ్రాల తేజశ్రీ , గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన మోపర్తి నవీన్ కుమార్ చౌదరి కమాండ్ ఎడ్ల జత లాగిన దూరం 37 39 అడుగుల దూరాన్ని లాగి మొదటి స్థానాన్ని 25 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం మాదల గ్రామానికి చెందిన జువా జి మేఘన నాయుడు ఎడ్ల జత 36 53.4 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ స్థానాన్ని 20 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం ఆకివీడు గ్రామానికి చెందిన విజయలక్ష్మి నాయుడు బుచ్చి గారి హరికృష్ణ నాయుడు ఎడ్ల జత 3600 అడుగుల దూరాన్ని లాగి మూడో ప్రైజ్ నాలుగో సైజును కమాండ్ గా కైవసం చేసుకున్నారు. గుంటూరు జిల్లా కొల్లిపర మండలం కొల్లిపర గ్రామానికి చెందిన గుది బండి శ్రీనివాసరెడ్డి 3600 దూరాన్ని లాగి మూడు, నాలుగు ప్రైజులను సమానంగా కైవాసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం మా చాయ పాలెం గ్రామానికి చెందిన గౌరు కార్తికేయ ఎడ్ల జత మూడు,3291.4 అడుగుల దూరాన్ని లాగి 5వ బహుమతిని ఎనిమిది వేల రూపాయలనుకైవాసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం విశ్వ పాలెం గ్రామానికి చెందిన



జిల్లి నాగమల్లేశ్వరరావు ఎడ్ల చేత 32 1 9.2 అడుగుల దూరాన్ని లాగి ఆరో బహు మతి 6000 రూపాయలను కైవసం చేసుకున్నారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం అంకల రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఏడో బహుమతిని 5000 రూపాయలను కైవసం చేసుకున్నారు. ఈ ఎడ్ల బల ప్రదర్శన పోటీలకు న్యాయ నిర్ణయతలుగా సూరపనేని రాధాకృష్ణ శ్రీనివాసరావు లు వ్యవహరించారు. ఎడ్ల బల ప్రదర్శన పోటీలకు ఎడ్లను తీసుకొచ్చిన రైతులకు భోజన వసతి కమిటీ వారు కల్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, టిడిపి మాజీ మండల కన్వీనర్లు, టిడిపి సర్పంచులు, టిడిపి ఎంపీటీసీలు స్థానిక నాయకులు, మహాకూటమి నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రూ .10 వేలు ఆర్థిక సాయం అందజేత

**తాడేపల్లి,మేజర్ న్యూస్:**

గత రెండు సంవత్సరాల నుంచి బ్రెయిన్ క్యాన్సర్ తో ఇబ్బంది పడుతున్న చిన్నారి కార్తీకకు శనివారం జనసేన పార్టీ నాయకులు అండగా నిలిచారు. తాడేపల్లి కి చెందినగుణాల నాగదీపక్, గుణాల ప్రశాంతి, దంపతులకు ఇద్దరు కుమార్తెలు. వారిలో పెద్ద కుమార్తె కార్తీక గత రెండు సంవత్సరాలుగా బ్రెయిన్ క్యాన్సర్ తో ఇబ్బంది పడుతోంది. హైదరాబాద్ బసవతారకం హాస్పటల్లో ట్రీట్మెంట్ చేయడం జరిగిందని ఫోస్టేజ్ లో ఉన్న పాపకి 9 సర్జరీలు 30 కీమోలు 30 రేడియేషన్ పెట్టారని పాప తల్లి ప్రశాంతి తెలిపింది.పాప బెడ్ మీదనే ఉంటుందని రోజు ఫిజియోథెరపీ చేయించాలని పాప నడవటానికి ఇబ్బంది పడుతుందని ఆవేదన చెందుతూ కుటుంబ పరిస్థితి సరిగ్గా లేదని జనసేన పార్టీ నాయకులను కలిశారు. వెంటనే జనసేన పార్టీ నాయకులు స్పందించి రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాడేపల్లి పట్టణ 19వ వార్డు అధ్యక్షులు కాశిమాల దినేష్ చక్రవర్తి,ఉపాధ్యక్షులు వీరిశెట్టి వెంకటేశ్వరరావు, ఎంటీఎంసీ కార్యదర్శి మేకా నాని , సలాం సెంటర్ నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు, కేఎల్ రావు కాలనీ నాయకులు కిలాని మణికంఠ, జగ్గపు మణికంఠ , ముగ్గురోడ్డు నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళా కార్యక్రమాల్లో పాల్గొన్న మాచవరం ఆర్యవైశ్యులు

**మాచవరం , మేజర్ న్యూస్**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న కుంభమేళా కార్యక్రమానికి మాచవరం మండలం నుండి ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు .శనివారం తెల్లవారుజామున త్రివేణి సంఘంలో పుణ్యస్నానమాచరించి తమ భక్తీని చాటుకున్నారు 144 సంవత్సరాల కి ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళా కార్యక్రమంలో పాల్గొని త్రివేణి సంగమం కలయిక అయినా ఈ నదిలో స్నానం చేయటం ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాల్ రమేష్ ఆర్యవైశ్య నాయకులు సూర్య నాగేశ్వరరావు కొత్త సాంబయ్య తెల్లాకుల లక్ష్మీనారాయణ దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఢిల్లీలో బీజేపీ ఘన విజయం..! దుర్గిలో సంబరాలు..!!

**దుర్గి , మేజర్ న్యూస్**

ఇటీవల ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల లెక్కింపు పూర్తయింది. ఎన్నికల ఫలితాలలో భాగంగా బిజెపి అఖండ మెజారిటీతో విజయకేతనం ఎగురవేసింది. ఈ సందర్భంగా మండలకేంద్రమైన దుర్గిలో బిజెపి నాయకులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందని అని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వెలిదండి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు స్వీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బి సి మహిళా మోర్చా జిల్లా నాయకురాలు గంజర్ల లక్ష్మీ, ఎస్సీ మోర్చా నాగేండ్ల మరియదాస్, టిడిపి పట్టణ అధ్యక్షులు పగడాల చెన్నకేశవులు, తెలుగు యువత సింగు నాగేశ్వరరావు, సూరె కృష్ణ,జనసేన పట్టణ అధ్యక్షులు రుద్రాల రవి కప్పెర పెద్దిరాజుమరియుకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.